రాజంపేటకు 111 కిలోమీటర్ల దూరములోని హనుమకొండపల్లి స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి కె. ప్రభావతమ్మ గ్రామ పంచాయితీ నూతన భవనానికి ప్రారంభోత్సవము చేశారు. కడప విద్యుత్ బోర్డు సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ కె. జోగారావు, పీడి విద్యుత్తు డివిజను సమితాయను మీట గొక్కి డివిజను వెలిగించి ప్రారంభోత్సవము గావించారు. రాజంపేట సమితి మాజీ అధ్యక్షులు శ్రీ కె. నారాయణ రెడ్డి రూ. 15 వేల ఖర్చుతో నిర్మించిన పాఠశాల భవనమునకు శంకుస్థాపన గావించగా, రాజంపేట వ్యవసాయ మార్కెట్టు కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. రామరాజు గ్రామములోని ప్రభుత్వ వైద్య శాల భవనమునకు ప్రారంభోత్సవము చేశారు.

ఈ సందర్భముగా ఏర్పరిచిన బహిరంగ సభకు సమితి మాజీ అధ్యక్షులు శ్రీ కె. మారారెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత గ్రామ పంచాయితి సర్పంచ్ శ్రీ వెంకట సుబ్బరాజు సభికులకు స్వాగతం చెప్పుతూ, గ్రామములో ఉన్నత పాఠశాల స్థాపించుటలో సహకరించమని శ్రీ కె. ప్రభావతమ్మను కోరారు.

శ్రీమతి కె. ప్రభావతమ్మ శ్రీ కె. జోగారావు, శ్రీ కె. రామారావు సభలో ప్రసంగించారు. కడప విద్యుత్తు బోర్డు డివిజను ఇంజనీరు శ్రీ రంగారెడ్డి, రాజంపేట విద్యుచ్ఛక్తి శాఖ అసిస్టెంటు డివిజను ఇంజనీర్లు శ్రీ సి. పి. రెడ్డి, శ్రీ రామ చంద్ర రెడ్డి, ప్రజా పనుల శాఖ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ రామ చంద్ర రెడ్డి రాజంపేట పశు సంవర్ధక శాఖ అసిస్టెంటు డైరెక్టరు డా. హెచ్. సుభాన్ సింగ్, రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వెటరినరీ ఆఫీసరు డా. భుజంగ రావు, డా. పాల్ రెడ్డి మరి వేదిక నలంకరించారు. సర్పంచ్ శ్రీ వెంకట సుబ్బరాజు అభ్యాతులకు విందు ఏర్పాటు చేశారు. శ్రీ వెంగళ్ రాజు వందన సమర్పణ చేశారు

బనగానపల్లెలో బాలవాడి కేంద్రం ప్రారంభం

బనగానపల్లిలో అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంగా బాల్వాడి కేంద్రానికి శ్రీ ఎం. బలరామరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. స్థానిక కస్తూర్బా బాయి మహిళా మండల అధ్యక్షురాలు శ్రీమతి కులుసుమ్ బేగం, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పి. ఎస్. వి. డి. రుక్మాబాయి గారి సమావేశంలో పాల్గొన్నారు. మండల విస్తరణాధికారిణి శ్రీమతి పార్వతీదేవి డి. ఇ. శ్రీ యస్. వి. ఎస్. ఆచారి కూడా సమావేశంలో ప్రసంగించారు. సర్పంచ్ శ్రీ ఎ. కృష్ణమూర్తి వందన సమర్పణ గావించారు.

యు. పి లో రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన

లక్నో, జనవరి 10:

ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు వ్యతిరేకిస్తూ ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్‌లో సాగుతున్న ఆందోళనలో బారాంకీ జిల్లా దర్యాబాద్ రైల్వేస్టేషన్‌పై ఒక గుంపు దాడిచేసి వార్తా సరాసరి సౌకర్యాలను నాశనం చేసిందని అధికారి ప్రతినిధి చెప్పారు. లక్నో—సైజాపూర్ సెక్షన్‌లో ఈ స్టేషన్ ఉన్నది.

ప్రముఖ పారిశ్రామికవేత్త, బిర్లా పారిశ్రామిక కేంద్ర వ్యవస్థాపకులు శ్రీజి. డి. బిర్లా తొలిసారిగా నేడు హైదరాబాదు వస్తున్నారు. ఈయన ఇక్కడ నీలాద్రిదివద్దగల వేంకటేశ్వర స్వామి ఆలయం చూస్తారు. శ్రీబిర్లాకు గాంధి మహాత్మునితో సన్నిహిత సంబంధం ఉంది. ఈయన బాపుతో సంబంధం గురించి గ్రంథాన్ని లండన్‌లో యీ మధ్యనే ప్రచురించారు. భారత వాణిజ్య మండలిని శ్రీ బిర్లా 1925 లోను, భారత వాణిజ్య పారిశ్రామిక మండలిని సమాఖ్యను 1927 లోను నెలకొల్పారు. ఈయనకు ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య నేటి ఉదయం 11 గం. కు జూబిలీ హాలులో సన్మానం చేస్తుంది.

'డిటెన్షన్' నిబంధనలు రద్దుకు క్షమాభిక్ష సంస్థ సూచన

లండన్, జనవరి 10:

ప్రెసిడెంట్ డిటెన్షన్‌కు వీలు కల్పించే రాజ్యాంగ నిబంధనలను తొలగించాలని అంతర్జాతీయ క్షమాభిక్ష సంస్థ భారతదేశాన్ని కోరింది.

తమ ప్రతినిధివర్గం గత ఏడాది జనవరిలో భారతదేశం పందర్శించినపుడు దాదాపు వెయ్యిమంది హింసపక్షం 500 మంది రాజకీయ నిర్బంధులైన కారణాలవల్ల జైళ్ళలో ఉన్నారని ఈ సంస్థ ఒక నివేదికలో పేర్కొన్నది.

373 మంది నక్సలైట్లు డిటెన్షన్‌లో ఉన్నారని ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రకటించిందని, విచారణలు త్వరితంచేయాలని విచారణ సమయంలో రాజకీయ ఖైదీలందరికీ బెయిలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని క్షమాభిక్షసంస్థ కోరింది.

భారత పర్యటన సమయంలో తమ ప్రతినిధులు వీడుగురు వ్యక్తులతో ఇంటర్వ్యూలు జరిపిందని, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విధించిన ఎమర్జెన్సీ కాలంలో రాజకీయ ఖైదీలను చిత్రహింసలకు పెట్టారనే ఆరోపణ చిన్నదేనం అయిందని తెలిపింది.

1977 నుం. మార్చికి పూర్వం పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రాజకీయ ఖైదీలను చిత్రహింసలకు గురిచేయడం, చదువుకు నంటి అక్రమాలకు పాల్పడ్డారనే వార్తలను కూడా ప్రతినిధి వర్గం విచారించింది. ఈఆరోపణల దర్యాప్తు పనుల అధికారిక విచారణ సంఘాలు ప్రభుత్వం నియమించాలని, హత్యలకు పాల్పడ్డారనే ఆరోపణలకు గురయిన పోలీసు అధికారులపై విడిగా దర్యాప్తు జరగాలని ఈసంస్థ కోరింది.

క్షమాభిక్ష సంస్థ భారత ప్రభుత్వానికి మొత్తం 18 సిఫారసులు చేసింది. వీటిలో మరణ శిక్ష రద్దు, అక్రమరాజ్యనివారణ నిబంధనల మేరకు జైళ్ళలో నిర్బంధాలు మెరుగుపరచడం కూడా సిఫారసు చేయబడ్డాయి.

కేంద్ర సిబ్బందికి అదనపు డి.ఏ.

న్యూఢిల్లీ, జనవరి 10:

నిత్యావసరాల ధరల సూచి పన్నెండు నెలల సగటు ఇప్పుడు 328 పాయింట్లు దాటింది. దీనివల్ల కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 1978 డిశంబరు నుండి అదనపు డి. ఏ. లభిస్తుంది.

లేబర్ బ్యూరో విడుదల చేసిన వివరాలను బట్టి 1978 నవంబరు మాసానికి సూచి 340 పాయింట్లు ఉన్నది. అంతకుముందు నెల కూడా అదేవిధంగా ఉన్నది. అయితే పన్నెండునెలల సగటు తీసుకుంటే అది 328.75 పాయింట్లు అవుతున్నది.

పాయిన్టుపరి 1978 జనవరి నుండి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు అదనపు డి. ఏ. ఇచ్చారు. 1977 డిశంబరులో పన్నెండు నెలల సగటు 320 పాయింట్లు దాటినప్పుడు ఈ అదనపు డి. ఏ. ఇవ్వడం జరిగింది.

ప్రతిపాది అదనపు డి. ఏ. చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వానికి సుమారు రు. 52 కోటు ఖర్చవుతుంది.

మట్కాజూదం: నిజామాబాద్‌లో 14వ తేదీన సభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10:

దేశంలో జరుగుతున్న మట్కా జూదం సంగరవాణావంటి విషయాలనుగూర్చి చర్చించేందుకు ఈనెల 14 వ తేదీన నిజామాబాదు కలెక్టర్ కార్యాలయం సమీపంలో సభ జరుగుతుందని శ్రీ జి. బాబు తెలిపారు.

అస్సాం సరిహద్దు సంఘటనలపై ఉన్నత స్థాయి విచారణ

న్యూఢిల్లీ, జనవరి 10:

అస్సాం—నాగాలాండు సరిహద్దులోని గొల్లఘాట్ పబ్ డివిజన్‌లోని అనేక గ్రామాలపై నాగా తిరుగుబాటుదారులు ఆయుధాలతో దాడి చేసిన సంఘటనలపై ఉన్నతస్థాయి విచారణను జరిపించటానికి ప్రధాన మంత్

గంటల పంచాంగం

1979 జనవరి 11 గురువారం
శ్రీ శార్వరి యుక్త పౌష శు. పుష్య శుద్ధ త్రయోదశి సా. 8—23, శుక్లపక్ష సా. 4—11, జ్యేష్ఠా రా. 1—28 ల 3—14 మ.

1979 జనవరి 12 శుక్రవారం. శుద్ధ చతుర్దశి సా. 10—22, కృష్ణ సా. 6—23, జ్యేష్ఠా లేక.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1968 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరువరించిన
నరవర యప్రతిమాన స్వభావమును తనమనంబునకుఁ దా
కొరులకు నవి పేయఁబనికి
నరాయణుఁడు నరమధర్మవశముఁ జెల్లన్,
(మహాభారతము)

శ్రీకాళయుక్త నామవత్సర. పుష్య శుద్ధ త్రయోదశి
గురువారం

ఉప ఎన్నికలు

రాష్ట్రంలో సికింద్రాబాద్, సిద్దిపేటలనుంచి లోక్‌సభకు గత ఆదివారం జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్-ఐ పార్టీ ఈ రెండు స్థానాలను నిలుపుకొంది; సత్తుపల్లినుంచి శాసన సభకు జరిగిన ఉప ఎన్నికలో ఆ స్థానాన్నికూడా ఈ పార్టీ గెలుచుకుంది. శాసన సభకు నిడుమోలునుంచి జరిగిన ఎన్నికలో మార్క్సిస్టుపార్టీ తన స్థానాన్ని నిలుపుకొంది. దక్షిణాదిలో విజయాన్ని సాధించాలని జనతాపార్టీ చేసిన ప్రయత్నం మరోమారు విఫలమయింది. సికింద్రాబాద్, సిద్దిపేట లోక్‌సభ స్థానాలలో 1977 లో నెగ్గడంవల్ల ఈ రెండుచోట్ల ఈమారుకూడా తాము నెగ్గగలమని కాంగ్రెస్-ఐ వారు మొదటినుంచి విశ్వాసంతో ఉన్నారు. అయితే, అప్పుడు సికింద్రాబాద్‌లో కొద్దిఓట్లతేడాతో తమ అభ్యర్థి ఓడిపోవడంవల్ల, ఈమారు ఈ స్థానాన్ని కైవసం చేసికోవాలని జనతాపార్టీ గట్టి ప్రయత్నం చేసింది. ప్రధాన మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ తొలిసారిగా ఉపఎన్నికలో జనతా అభ్యర్థికి ప్రచారం చేశారు; మరో ఏడుగురు కేంద్రమంత్రులు వచ్చారు; శ్రీ జార్జి ఫెర్నాండెజ్ భారం రోజులపాటు ఉన్నారు. కాంగ్రెస్-ఐ తరఫున ఆ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి, రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రచారం చేసారు. శ్రీమతి గాంధిని పార్లమెంటునుంచి బహిష్కరించడాన్ని, ఆమెకు శాసనాధికార విధింపడాన్ని ఈ ఉప ఎన్నికలలో ముఖ్యమంత్రి ప్రధాన సమస్య చేసారు. 1977 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌నుంచి ఒక్క సంఖ్యాల స్థానాన్ని మాత్రం జనతాపార్టీ గెలుచుకుంది. కాని ఇక్కడ గెలుపొందిన శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతికావడంతో, ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. అప్పుడు కాంగ్రెస్-ఐ గెలిచింది. దీనితో ఆంధ్రప్రదేశ్‌నుంచి లోక్‌సభలో జనతాకు ఒక్క స్థానంకూడా లేకుండాపోయింది. ఇప్పుడు జరిగిన రెండు ఉప ఎన్నికలలో కూడా జనతా గెలవలేక పోయింది. కిందటిసారికీ, ఇప్పటికీ ఓట్ల తేడాలోకూడా పెద్ద మార్పు కనిపించింది. 77 లో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ ఎం. ఎం. హషీం, జనతా అభ్యర్థిగా శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ పోటీ చేసినప్పుడు, 3800 ఓట్లతేడామాత్రం వచ్చింది. ఇప్పుడు కాంగ్రెస్-ఐ అభ్యర్థి శ్రీ శివశంకర్‌కు, జనతా అభ్యర్థి శ్రీమతి లక్ష్మీకాంతమ్మకు సుమారు ఇరవై వేల ఓట్లు తేడా వచ్చింది. సిద్దిపేటలో జనతా అభ్యర్థి శ్రీ రామచంద్రరావుపై కాంగ్రెస్-ఐ అభ్యర్థి శ్రీ ఎల్లయ్య 1.74 లక్షల ఓట్ల అధిక్యతతో గెలుపొందారు. పట్టణప్రాంతమయిన సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఇప్పుడు కాంగ్రెస్ ఐకి 16 వేల ఓట్లు అధికంగా రావడం ఆశ్చర్యకరంగా ఉన్నదని జనతా పార్టీ వర్గాలవారు అంటున్నారు. శ్రీమతి ఇందిరాగాంధి జైలునుంచి విడుదల కాగానే ఇక్కడ ప్రచారానికి రావడం ఆ పార్టీకి ప్రయోజనకారి అయిందని అంటున్నారు. జనతాపార్టీలో అంతఃకలహాలు కూడా ఇందుకు కొంత కారణం కావచ్చు. 1977 లో కేంద్రంలో జనతాప్రభుత్వం ఏర్పడినప్పటికీ, దక్షిణాదిలో జనతాపార్టీకి సంబంధించినంతవరకు 77 కు, ఇప్పటికీ మార్పు ఏమీ లేదు కాబట్టి ఈ పార్టీ ఆత్మవిమర్శ చేసికొనడం అవసరం.

నదుల జాతీయీకరణకు తమిళనాడు మంత్రి సూచన

మద్రాసు, జనవరి 10

నీటి వనరులను గరిష్ఠస్థాయిలో, ప్రయోజనకరంగా వినియోగించుకునేందుకు వీలుగా దేశంలోని నదులను జాతీయం చేయాలని తమిళనాడు విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రన్ సూచించారు.

నీటి వనరుల, వాటి వినియోగ పద్ధతులపై యిక్కడ ఏర్పాటయిన సదస్సును ప్రారంభిస్తూ, నదీ జలాల సమస్యలను రాజకీయాలకు ముడిపెట్టరాదని ఆయన అన్నారు. నదీ జలాల విషయాలను చూచే వారు రాజకీయాలోచనలు కలిగివుండటంచేత వారి దోరణి అస్తవ్యస్తంగా వుంటున్నదని, ఈ కారణంగా నదీజలాల సమస్యలను పరిష్కరించే ప్రయత్నాలు ఫలించడంలేదని శ్రీ రామచంద్రన్ అన్నారు.

ప్రతి రివర్ బేసిన్‌కు ఒక సాంకేతిక మండలి వుండాలి. ఇది స్వతంత్రమైనదిగా వుండాలి. ఒక నదిలోని మిగులు జలాలను తక్కువ నీరున్న నదులలోకి మళ్లించాలి. ఆ విధంగా గరిష్ఠస్థాయిలో నీటిని వినియోగించుకోవాలన్నారు.

గోనెసంచిలో మృతదేహం

బళ్లారి, జనవరి 10:

పాపినాయన కనపర్తి గ్రామంలో శ్రీ కురువర కరియప్ప భార్య అంకమ్మ ఆచూకీ తెలియడం లేదట. ఆమె డిసెంబరు 28వ తేదీనికి వెళ్లింది. తిరిగి ఇంటికి రాలేదు, ఆమె భర్త శ్రీ కరియప్ప తదితరులు ఆమెకోసం వెతికారు కాని ఆమె జాడ తెలియ రాలేదు.

శైలంహొడ్డి కెరి సమీపంలోని రిజర్వాయరులో ఒక మృత దేహం కనుగొనబడింది. ఈ మృత దేహం గోనె సంచిలో వేసి కట్టి పడవేసినట్లు తెలుస్తున్నది.

గతిలేమారు పోలీసులు తేలు దర్యాప్తు జరుపు జరుపుతున్నారు.

నా రాజకీయ గురువు డాక్టర్ చెన్నారెడ్డి

వ్యక్తి జీవితంలో అతనికై సంవత్సరాలకాలం ఒక మలుపురాయివంటిది. జీవితంలో తను చేసిన కార్యకలాపాలు తనకు కల్గిన అనుభవాలు ఒక్కసారి గుర్తుకు వస్తాయి. పనుకాలకు లొక్కసారిగా గతాన్ని సింహావలోకనం చేసి అతనిలోని మంచి చెడ్డలను బేరీజువేసే తరుణం, విజయాపజయాలు తూచేవి అవుతాయి.

డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారికి జనవరి 11 న 60 సంవత్సరాలు పూర్తవుతాయి. వ్యక్తిగా చెన్నారెడ్డిగారి అర్హతలంటే అతనిని ముఖ్యమంత్రిగా ఎన్నికైనవారు. తెలుగుదేశంలోని ఒక అమూల్య వ్యక్తిగా ప్రజలు ఆయన యుండుటుండే అభిమానాన్నిబట్టి నిస్సిమ్మపూర్తి ఉత్సాహం జరుపు జరుపుతున్నారని నా విశ్వాసం.

డాక్టరుగారికి ఇంత త్వరగా జరపాలని యేల్లు ఎలా నిండాలు? ఆయన జీవితం ఇంత త్వరగా ఎలా పరుగెత్తింది? 1947 లో ఆయనను విజయవాడలో కల్సుకున్న నాటినుండి నిన్నటి పూర్తి నాటివరకు జరిగిన, నే నెరిగిన సంఘటనలన్నీ ఒక్కొక్కటే కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నవి. విజయవాడలో ప్రథమంగా చెన్నారెడ్డిగారి క్యాంపుకు వెళ్ళినాను. ఎంతో ఆదరంతో, ఆప్యాయతతో నాతో మాట్లాడినారు డాక్టరుగారు. అప్పుడు వారొక తెలుగు వార పత్రిక నడుపుతుండేవారు. తెలంగాణాలో దానికి కొంతకాలం మంచి ఆదరణ లభించింది. డాక్టరుగారి తెలుగు రచనా పటిమను చూచి నేను ముగ్ధుడనైనాను. ఆయన మాట్లాడిన దోరణి, తను నమ్మిన ఆదర్శాలలో గల అచంచల విశ్వాసం—కార్యదీక్ష—నన్నాకర్షించాయి.

1952 లో డాక్టరుగారు వ్యవసాయశాఖకు మంత్రి అయినారు. ఆ రోజులలో డాక్టరుగారంటే హడలు. కీ. శే. సంగారెడ్డిగారు డాక్టరుగారిని సంప్రదించనిదే యే నిర్ణయం తీసుకునేవారు కారు. హైదరాబాదు రాష్ట్రపు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు చెన్నారెడ్డిగారిని గురించి అప్రమత్తంగా వుండనలసి వచ్చేది.

1953 లో ఆంధ్ర రాష్ట్రం నిర్మాణం కావడం రాష్ట్ర పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేయడం జరిగినప్పటి నుండి హైదరాబాదు రాష్ట్ర భవిష్యత్తును గూర్చిన ఆందోళన ప్రారంభమైంది. డాక్టరుగారందులో ప్రముఖమైన పాత్ర వహించారు. తుర తరాల నుండి త్రిభాషా రాష్ట్రంగానున్న హైదరాబాదు విభజించగూడదనే వాదన ఒకవైపు—విశాలాంధ్ర కావాలనే వాదన మరోవైపు నడవసాగింది. విభజన సూత్రాన్ని అంగీకరించి తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా చేయాలనే వాదనను డాక్టరుగారు సమర్థించారు. మూడు భాషలను మాట్లాడేవారిలో ఐక్యమత్యం లోపించింది. కొత్తగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్ర నాయకులు తెలంగాణా నాయకులను అప్పించడానికి సర్వ విధాల కృషి సాగించారు. తెలంగాణా వారిని తమ వైపు త్రిప్పుకునే ఆంధ్ర నాయకుల దోరణి డాక్టరుగారికి అంతగా నచ్చలేదు. పెద్ద మనుషుల ఒప్పందం జరిగింది. నాయకుని ఎన్నిక సంరంభం ఆరంభమైంది. కీ.శే. జె.వి. నర్సింగరావు సంజీవరెడ్డిగారి పక్షం చేరిపోయారు. దానితో తెలంగాణా పక్షం బలపడసాగింది. తెలంగాణావారు ఎన్నికలలో పాల్గొనక ఆంధ్ర నాయకుల జలబలాలు తేల్చుకొమ్మనివుంటే బాగుండేది. కాని జె. వి. ఒక పక్షం చేరడంవల్ల డాక్టరుగారికి గోపాలరెడ్డిగారిని బలపరచక తప్పలేదు. గోపాలరెడ్డిగారు గెలివవుంటే తెలంగాణావారికి అన్యాయం జరిగివుండేది కాదని తెలంగాణావారికి ఒక మూల వుంటుంది. అప్పుడు డాక్టరుగారు తెలంగాణాకి ప్రత్యేక రక్షణ ఇచ్చివుండేవారు. కాని సంజీవరెడ్డిగారు గెలవడంతో కథ తారుమారైంది. డాక్టరుగారు రాజకీయంగా తనను దీటుకొన్నందుకు ప్రతిచర్యగా తెలంగాణాకు అన్యాయం జరిగిందని కొందరు వాదించగా—ఆంధ్రుల స్వభావమే అంత అని మరికొందరు కథలు చెప్పుకున్నారు. ఈ ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డిగారు ఆ పదవి తనకు "ఆరవ వేలు" వంటిదని అభివర్ణించారు. ఆంధ్ర తెలంగాణా వైషమ్యాలకు అంకురార్పణ జరిగింది. అనివార్య పరిస్థితులలో ఉద్యమాలకు నాయకత్వం వహించడం తప్ప డాక్టరుగారు విభజన కెప్పుడు చిత్తసంతాటి లేదు. హైదరాబాదు రాష్ట్రం యథాతథంగా ఉండాలన్న వాదనను సమర్థించారు డాక్టరుగారు! విభజన కావాలన్నారు మహారాష్ట్రులు. ఒక సందర్భంలో నెహ్రూగారు ద్విభాషా రాష్ట్రాలు నిర్మించాలని ఆలోచించారు. అప్పుడు డాక్టరుగారు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలు కలసి ఒక రాష్ట్రం చేయాలని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ మొదటిమంత్రివర్గంలో డాక్టరుగారిని చేర్చకపోవడం తెలంగాణా వారికి రుచించలేదు. హైదెచ్చు జి. వి. ని తీసుకున్న తర్వాత వారి అసంతృప్తులు మరింత ధృవపడసాగినై. డాక్టరుగారిని ఆంధ్రప్రదేశ్ మొదటి మంత్రివర్గంలో చేర్చివుంటే ఆంధ్ర—తెలంగాణ సంబంధాలలో దరిమిలా వచ్చిన అవాంతరాలు కొంతవరకైనా తగ్గిపోయేవి.

డాక్టరు చెన్నారెడ్డి తెలుగు దేశంలోని అనేక నాయకుల నాకర్షించారు. సంజీవరెడ్డిని ఎదిరించిన దిట్టగా తెలుగు ప్రజల అభిమానాన్ని సంపాదించారు. ఒక తెలంగాణా నాయకుడు ఆంధ్ర దేశంలో ఇంతటి ప్రజాదరణ పొందడం బహుశా ఇదే మొదటిసారి. గ్రామ గ్రామాలకు సంచారం సాగింది, రైతులను—యువజనులను, పారిశ్రామికవేత్తలను పరిశ్రమల విద్యార్థులను పోస్టుడయాలోగ్ తో ఉత్సాహపరచారు డాక్టరుగారు. అందరే "నిన్నటి ఒకవారు" అనుకున్నారు. వంశాయతి రాజ్ ద్వారా పల్లె ప్రజల వాయకత్వానికి పురాటాలు చేశారు. ఆయనలో కార్యదీక్ష—చిత్తశుద్ధి—తను చేపట్టిన పని పూర్తి అయ్యేవరకు విశ్రాంతి నెరుగని కృషి పరిశ్రమించడం గోచరించాయి. రోజుకు సగటున 16 గంటలు పని చేయగలరు డాక్టరుగారు.

మన్నికమైన స్వభావం డాక్టరుగారిది. మాట అప్పుడప్పుడు పెళుసైనా మనసుమాత్రం నవనీతం! ఆయన కోపిష్టి అయినా మనసులోని మాటలు ఇతరులు అనుకుంటూరు. ఒక్కసారి ఆయనే చెప్పారు, 'నాకు చిన్నపిల్లలైనవారిని, అల్పులైన వారినే కటినంగా మాటలనిస్తాను గాని ఇతరులు అనుకున్నట్లు మనసు రాయి కాదు' అని. అప్పుడు దగ్గర ఆయన పనిచేసిన వ్యక్తులు నవ్వారు. నవ్వుతారు. అడుగుతారు. కేరింతలు కొడతారు. తను నమ్మినవారితో ఎంతో అమాయకంగా వ్యవహరిస్తారు. తన నమ్మినవారు యోగ్యులే మాలు, కష్టపెట్టరాలను వ్యయంగా అడిగి తెలుసుకుంటారు. డాక్టరుగారు—సతీమణి సావిత్రమ్మగారు అతిథి సత్కారంలోను ఆదరణలోను ఒకరి కొకరు తీసిపోరు.

1966 మార్చిలో డాక్టరుగారికి ఢిల్లీనుండి కేంద్ర మంత్రిగా చేరమని పిలుపు వచ్చింది. శ్రీమతి ఇందిరా గాంధి బ్రహ్మానందరెడ్డిగారిని తమ మంత్రి వర్గంలో చేరమని పిలిచిందని—అందు కాయన నాకన్న సమర్థుడైనవడా, చెన్నారెడ్డిగారిని నేను మీకిస్తానని అన్నారని, అందు కామె తన హర్షాన్ని తెలిపిందని—మిత్రులు వర్ణన్నా డాక్టరుగారు దానిని అంగీకరించారని చెబుతారు. రాష్ట్ర రాజకీయాలు ఒక పెద్ద మునిసిపాలిటీ రాజకీయాలవంటివి. కేంద్రంలో పని చేస్తే దేశం సమగ్ర చిత్రాన్ని పరిశ్రమ అర్థం చేసుకోవచ్చును. ఈ విశాల దృక్పథంతో నే నంగీకరించాను అన్నారు డాక్టరుగారు. అప్పుడు ఆయనపీద ఎన్నికల కేసు రాజధాని హైకోర్టులో నడుస్తోంది. అయినా సాహసంచూపి రాజధాని వదిలి వెళ్లారాయన. వెళ్ళిన 13 మాసాల తర్వాత హైకోర్టు ఆయనకు వ్యతిరేకంగా తీర్పు నిచ్చింది.

తీర్పు వెలడైన గంటలో కేంద్ర మంత్రి పదవికి రాజీనామా పంపారు. ఢిల్లీలో ఒక పూట కూడా ఆగకుండా హైదరాబాదుకు తిరిగి వచ్చారు. ఈ రీతి ఉన్నత సత్ సాంప్రదాయాన్ని నిలబెట్టారాయన. పదవినుండి వైదొలగి ఎన్నికల కేసులోనుప్రీంకోర్టుకు అప్పీలు చేసారు. విచారణ ఇంకా సాగుతుందని అనుకుంటున్న సమయంలో అకస్మాత్తుగా తీర్పువిచ్చింది సుప్రీం కోర్టు. డాక్టరుగారు ఆరుసంవత్సరాలు అజ్ఞాతవాసి అయినారు. ఆరు సంవత్సరాల రాజకీయ జీవితం శాసన సభలకు వెళ్ళకుండా గడపలి. ఆఖరికి ఎన్నికల సంఘం కూడా ఈ తీర్పులో మార్పు చేయాలని—6 సంవత్సరాలను తగ్గించాలని భావించలేదు—అడిగినా త్రోసి పుచ్చింది.

తెలంగాణాలో రెండుద్యమాలు జరిగాయి. ఒకటి తెలంగాణా ప్రజాసమితి (టి.పి.ఎస్. అధ్వర్యాన, రెండవదికాంగ్రెస్ పోరంపర్ సెపరేట్ తెలంగాణా పేరిట. రెంటికి డాక్టరుగారి సారథ్యమే. టి.పి.యస్. తెలంగాణాలోని 14 పార్లమెంటు సీట్లలో 10 సీట్లు గెలిచింది. ఇందిరా ప్రభంజనాన్ని తట్టుకొని ఒక ప్రాంతంలో అన్ని సీట్లు గెలవడం దేశంలో బహుశా మరెక్కడా జరగలేదు. ఇది డాక్టరుగారి నాయకత్వానికి గీటురాయి. ఆయన కీర్తి తారాపథాని కందుకున్న దిప్పుడే! ఇందిరా గాంధిగారుఆయనను కాంగ్రెసులో చేరమని ఆహ్వానించారు. ఆయన ఒకమాట చెప్పారు. 'నేను తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాల నెదుర్కోవడానికి ఉద్యమం నడిపాను కాని తిరిగి కాంగ్రెసు పార్టీకికాని, ఇందిరాజీకి కాని వ్యతిరేకం కాను' స్పష్టం చేశారు. రాజమండ్రి జైలులో తాను ఉన్నప్పుడు రాష్ట్ర పతి పదవికి ఎన్నికలు జరిగాయి. అప్పుడు టి.పి.ఎస్. వట్టి ఇందిరాగాంధిగారి అభ్యర్థి శ్రీ వి.వి. గిరిగారికే వత్తాయన్న సలహా లోనికి నుడ్చుంటుంది. ఇందిరా గాంధి యన ఆయనకు అభిమాన్ని పెరగాలన్నవన్నాయి. జాకీర్ హుసేన్ గారి పదవీ ఆయనకు ఎంతో భక్తి వుంది. ఆయనను ఆదర్శ నాయకుడుగా భావిస్తారు డాక్టరుగారు. బాబు రాజేంద్రప్రసాద్‌గారు, అలీ అహ్మద్ విద్యాయిగారు డాక్టరుగారిని బాగా అభిమానించేవారట. దక్షిణ దేశంనుండి పార్లమెంటుకు వచ్చిన యువకులలో ఉన్నత విద్యావంతుడు. హిందీలో అనర్గళంగా ఉపన్యసించగలవాడు, రాజకీయ చతురత కల్గిన వ్యక్తిగా భవిష్యత్తు కల్గిన నాయకుడుగా వారి రిరువురు డాక్టరుగారిని ఆశీర్వదించారు. అదేవిధంగా వంశీధర్ శాస్త్రి గోపాలాచారి కూడా డాక్టరుగారి రాజకీయ చాతుర్యానికి కార్యదక్షతకు ఎంతో ఆకర్షితులయ్యారు. హైదరాబాదుకువచ్చిన రాజకీయ వ్యక్తి ఏవరైనా చెన్నారెడ్డి ని చూడకుండా వెళ్ళడం తమ యాత్రలో ఒక లోపంగా భావిస్తారని ఒక ఉపన్యాసంలో పేర్కొన్నారు రాజాజీ. పెద్దలు రంగనాథరావు డాక్టరుగారిని కిసాన్ మజ్దూర్ ప్రజా సమైక్య వాయకత్వం కల్గిన నిండు వ్యక్తిగా వర్ణించి ఆప్యాయతతో మురిసిపోతుంటారు.

డాక్టరుగారి ఢిల్లీ కేంద్ర పదవి ఒక సువిశాల దృక్పథాన్ని, వేదికను ఆయనకై నిర్మించింది. తను పదవిలో ఉన్నది పదమూడు మాసాలైనా 13 సంవత్సరాల అనుభవాలను సంపాదించారు. ఢిల్లీ నాయకులు. ఉత్తరప్రాంతం ప్రజల మీద చెరగని ముద్ర వేశారు డాక్టరుగారు. దక్షిణ దేశంనుండి వచ్చిన ఒక వ్యక్తి ముఖ్యమంత్రిగా అనుభవం లేకుండా ఇంత గొప్ప చాతుర్యాన్ని ప్రదర్శించగలరని ఎవ్వరు వూహించలేదట. ఆయన హిందీ ఉపన్యాసాలు చాలా మందిని ముగ్ధులను చేసాయి. ఉత్తర భారతంపీద డాక్టరుగారి రాజకీయ దండయాత్రకు ఆయన హిందీ వ్యక్తిత్వం ఒక ఆయుధమైంది. ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా ఆయనకు మరో అవకాశం లభించింది. పదవికి విధి విధానంవల్ల దూరం చేయబడిన డాక్టరుగారిని రాజకీయ వైరాగ్య పీటమైన గవర్నరు పదవిలో అధిష్ఠింపజేసినా, అధికారాంగన ఆయనను అక్కడ కూడా వరించింది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి రాజీనామావల్ల మొదలైన అధికార యోగం ఎమర్జెన్సీవల పరిపూర్ణత చెందింది. డాక్టరుగారి లక్నోలో కల్పుకున్న వాత్సల్యం ఆయనను గవర్నరు అనుకోలేదు. ముఖ్యమంత్రే అన్నారు. ముఖ్యమంత్రులందరికన్నా ఎక్కువగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించి ప్రజాభిమానాన్ని ప్రాముఖ్యతను సంపాదించారు.

ఉక్కు మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు—ఉత్తరప్రదేశ్ ప్రజల గవర్నరుగా ఆయన చూపిన ప్రతిభా విశేషాలు అనర్గళ హిందీ వాక్‌చాతుర్యం—పార్లమెంటులో ఆయన చూపిన రాజనీతిజ్ఞత భారతదేశ అగ్ర నాయకులకు కొరుకు కొంటిన కొద్దిమంది నాయకులలో డాక్టరుగారు ఒకరని నిరూపించాయి.

కేంద్రంలో మరొక ప్రభుత్వం రాకతం కాంగ్రెసులో కలతలు చెలరేగడం డాక్టరుగారి హృదయంలో సంక్షోభం కలిగించాయి. స్వరాష్ట్రానికి తిరిగి రావాలనిపించింది ఆయనకు. గవర్నరు పదవికి రాజీనామా చేసి హైదరాబాదు చేరుకున్నారు.

కాంగ్రెసు 1969 తర్వాత మరొకసారి చీలవలసిన తరుణం వచ్చింది. డాక్టరు చెన్నారెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ మండి ఇందిరాగాంధి పక్షాన నిలిచారు. మిగిలిన నాయకులు తర్వాత చేరారు. కాంగ్రెసు (ఐ) పార్టి నిర్మాణం జరిగింది. డాక్టరు గారు దానికి అధ్యక్షులైనారు. ఆయకున్నుకై ఇందిరా కాంగ్రెస్ పెద్ద మెజారిటీతో గెలిచింది, డాక్టరుగారు ముఖ్యమంత్రి అయినారు.

పూర్ణాయుష్కుడం గడించిన రాజకీయ చేతగా తెలుగు ప్రజల ఆరాధ్యోగిగా ముఖ్యమంత్రి పదవినలంకరించిన డాక్టరుగారికి ప్రత్యేకంగా తెలంగాణ ప్రజలయెడ ఒక గురుతర బాధ్యతవున్నది. ప్రత్యేక తెలంగాణాలో తెలంగాణా వారు వూహించుకున్న కలలు సమగ్రాంధ్ర రాష్ట్రంలో సాధించి వారి నితృప్తి పరచాలి. డాక్టరుగారు దీనిని సాధించి తీరుతారనేవిశ్వాసం నాకున్నది.

కళలను— సౌందర్యాన్ని ఆరాధించే కళా హృదయుడు డాక్టరుగారు. సంగీత నృత్య శిల్ప కళలేగాక సినీ నాటక కళలు కూడా ఆయన పాయాలో మూడు పువ్వులు ఆరుకాయలు కాస్తాయని ఆశించవచ్చు. అందుకే ఆయన సమాచార—సినీశాఖలను తనవద్ద నుంచుకున్నారు.

డాక్టరు గారికి ఆధ్యాత్మిక చింతన—దైవంలో ఏంతో విశ్వాసం వుంది. జ్యోతిష్య శాస్త్రాలలో చక్కని ప్రవేశం వుంది. స్వయంగా దైవభక్తులు జగద్గురు శృంగేరి శంకరాచార్యులువారు ఆయనకు ప్రత్యక్షదైవం. దేవాలయ పునరుద్ధరణ దైవభక్తి వంటి మంచి సాంప్రదాయాలు విద్యార్థి దశలోనే వారిని సన్మార్గంలో పెట్టే నీతి బోధనలకు ప్రాధాన్యత లభిస్తుందనడానికి సందేహం లేదు.

మనది దరిద్రదేశం—పనరులు కల్గి కూడా దారిద్ర్యంలో మునిగివున్నది మనరాష్ట్రం ఆర్థిక రంగం వికాసం నిరుద్యోగ నిర్మూలనా కార్యక్రమాలను మార్గదర్శిక మాత్రాలుగ గ్రహించారు డాక్టరుగారు. అయితే రెండు లోజాలు ఉపవాసం చేసిన వారికి ముందు అన్నం పెటా అన్న సూత్రాన్ని పాటించి, హరిజనులకు గిరిజనులకు వెనుకబడిన తరగతుల వారికి వారి వెను వెంటనే దరిద్రులైన ఇతరులకు చేయూత నిచ్చే కార్యక్రమాల నెన్నిటినో చేపట్టారు డాక్టరు గారు.

వారి నాయకత్వం ఈ రాష్ట్రానికి ఒక నూతన తేజస్సును—శాంతిసుస్థిరతను మహోజ్వల కీర్తి ప్రతిష్ఠలను సంపాదిస్తుందని నేను విశ్వసిస్తున్నాను. భగవంతుడు వారికి పరిపూర్ణాయువు నిచ్చి దేశసేవకు తమ భావి జీవితాన్ని పునరంకితం చేయాలని కోరుతున్నాను.

—శ్రీ కె. వి. కేశవులు.

తలనీలాలపై హక్కు ఆలయానిదే: హైకోర్టు తీర్పు

మద్రాసు, జనవరి 10:

స్వామి పేరిట సమర్పించుకున్న తలనీలాలు ఆలయానికే చెందుతాయి గాని క్షురకర్మ చేసిన వారికి కాదని మద్రాసు హైకోర్టు తీర్పు నిచ్చింది..

రామనాథపురం జిల్లా సత్తూరుతాలూకా ఇరుక్కుడి వద్ద గల మరియమ్మ ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి రామనాథపురం లిడిషనల్ సబ్ కోర్టు ఇచ్చిన తీర్పుపై దాఖలు చేసిన అప్పీలును విచారించి న్యాయమూర్తులు శ్రీ వి. సేతురామన్ శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యం తీర్పు చెప్పారు.

"శిరోజాలు అపరిశుభ్రమయినవే కావచ్చు, కాని వాటిని కానుకగా సమర్పించుకుంటున్న సమయంలో అవి చాలా విలువయినవిగా పరిగణించబడవచ్చు. అవి బదలాయించబడడానికి వెంటనే పొమ్ముగా మార్చుకోవడానికి వీలున్నది. కలుషితమయిందన్న సాకుతో చెప్పే ఆక్షేపణ నిలువజాలదు. హిందూ ధర్మశాస్త్రం చెప్పినట్టు భగవంతునికి సమర్పించే కానుకలలో అపరిశుద్ధమయినది ఏదీ లేదని అంగీకరిస్తాము చట్టప్రకారం చూస్తే తలనీలాలు ఆలయానికే చెందాలి. క్షురకర్మకారులు, పూజారులు ఇతర సిబ్బంది కేవలం సేవలు చేసేవారే. వారికి వాటిపై హక్కులేదు."

బదిలీకాబడ్డ ఉపాధ్యాయులు

ఆర్యా, 1969 వ సంవత్సరములో ఆంధ్రప్రాంతమునకు బదిలీ కాబడ్డ ఉపాధ్యాయులు తమ సమస్యలు యింకా అవరిష్కృతమగానే ఉండిపోయినందు నలన తమ పరిస్థితి రెంటికి చెడ్డ రేవళ్లుగా మారినందున అనేక కష్టనష్టములకు గురి కావలసి వస్తూ ఉంది. కనుక అట్టి ఉపాధ్యాయులందరూ తమ తమ సమస్యలను, సలహాలను దిగువ చిరునామాకు పంత చిరునామా గల స్థానంపులు అతికించిన కవరులో వీలయినంత త్వరగా పంపవలసినదిగా మనవి. తద్వారా సంఘటిత శక్తిని ప్రదర్శించి సమస్యలను సాధ్యమయినంత శీఘ్రముగా పరిష్కరించవ ప్రయత్నించుటకు వీలు పడగలదు.

బి.ఆర్. శ. రెడ్డి, జి.వ. హైస్కూలు, పెదకాదమగుండ్ల, పలూరు కారెం పూడి, 522614.

ఇంకెంతకాలం?

ఆర్యా, మంగళగిరి వద్ద రైల్వే లెవెల్ క్రాసింగ్ గేటు వద్ద రైలు ఇండ్ల రాక పోకల సందర్భంగా అనేక వాహనాలు నిలిచి పోతాయి. ఇది గమనించి వెంగళరావుగారి ప్రభుత్వ హయాములో అక్కడ ఒక హోవర్ బ్రిడ్జి నిర్మించాలని ఒక పథకం చేశారు. అది కార్యరూపం దాల్చింది. రైల్వే వారు స్థంభాలునిర్మించుటకు వరకు వారి పనిగా పెట్టుకొని సత్వరం ఆ పని పూర్తి చేశారు. మిగిలిన బ్రిడ్జిపనిఆర్ అండ్ బి వారు నిర్మించాలి. వారు అదంతా పూర్తిగా బ్రిడ్జి నిర్మాణం విలిపివేశారు. వెంటనే హోవర్ బ్రిడ్జి నిర్మాణమును పూర్తి చెయ్యాలి.

ఎన్. సూర్యనారాయణమూర్తి, ఎస్. ఆర్. కె. మూర్తి కుమారుడు, బ్రాడీపేట 2 వ లైను, కస్తూరి బిల్డింగ్స్, గుంటూరు—2.

పరిష్కారం ఎప్పుడు ?

ఆర్యా: నేను పంపిన 'మావూరిసమస్య' ప్రచురించి ఒక నెల ఘటితముగా దిన పత్రిక పంపుచున్నందుకు కృతజ్ఞత తెలుపుచుంటున్నాను.

పత్రికాముఖంగా ప్రచురించి మీ బాధ్యత మీరు నెరవేర్చుకున్నా మా అధికారులు ఆ సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారో తెలియకున్నది.

రెడ్డి అప్పారావు, ఉప్పురగూడెం.

కళకత్తా టెస్టు

ఆర్యా, భారత్, వెస్టిండీస్ జట్లమధ్య కలకత్తాలో జరిగిన 3 వ టెస్ట్ డ్రా ఉత్తేజకరంగా అనుకోని మలుపులతో డ్రాగా ముగిసినది. కొన్ని రికార్డులు స్థాపింపబడినవి. తన టెస్ట్ జీవితంలో గవస్కార్ 4000 పరుగులు పూర్తి చేయడం, 3 సార్లు రెండు యిన్నింగ్సులో సెంచరీలు చేసి, ప్రపంచ రికార్డు నెలకొల్పటం, 2వ వికెట్ పార్ట్నర్‌షిప్‌కు గవాస్కార్, వెంగసర్కార్ కలసి 344 పరుగులు చేయటం, 1 వికెట్ నష్టానికి, 361 పరుగులు చేసి డిక్లేర్ చేయటం, యువ బాట్స్‌మన్ వెంగసర్కార్‌తన టెస్ట్ జీవితంలో మొదటిసారిగా సెంచరీ చేయటమే గాక, 157 పరుగులు చేసి, నాటవుట్‌గా మిగలటం, ప్రత్యేకించి వెంగసర్కార్, గవాస్కార్‌కు సపోర్టు యిస్తూ 157 పరుగులు సాధించటం నిజంగా వెంగసర్కార్ బాటింగ్ ప్రతిభకు మంచి నిదర్శనం. యీ టెస్టులో యిన్ని రికార్డులు స్థాపించినందున భారత్ తప్పక విజయంసాధించి తీరుతుందని, క్రికెట్ అభిమానులు ఆశించారు. కాని అంపైర్లు 20 మాండేటరీ హోవర్స్‌లో 1 హ



సిబ్ సాగరిలో ఘర్షణలకు బాధ్యులు విద్రోహులుకారు

న్యూఢిల్లీ, జనవరి 10:

ఇటీవల అస్సాం— నాగాలాండు సరిహద్దులోని సిబ్‌సాగర్ జిల్లాలో జరిగిన ఘర్షణలలో 60 మంది ప్రాణాలు కోల్పోవడానికి కారణవిద్రోహులు బాధ్యులుకారని అస్సాం సి. డబ్ల్యు. సి. సభ్యురాలు మంత్రి శ్రీమతి లోలా చంద్ర బారువా తెలిపారు.

నాగాలాండు సరిహద్దులోగల గ్రామాలపై జరిగిన దాడివెనుక మేము నాగాలాండుతో వివాదం నెలకొన్నది లేదు అని బారువా పత్రికా విలేకరులకు చెప్పారు.

ఆదివారంనాడు ప్రధానమంత్రిని కలిసినప్పుడు అస్సాం— నాగాలాండు సరిహద్దు వ్యవహారంపై సంపూర్ణం కమిటీ నివేదిక సమర్పించవలసిందిగా శ్రీ బారువా మంత్రివర్గాన్ని అభ్యర్థించారు. ఈ నివేదిక ప్రకారమే అస్సాం ముఖ్యమంత్రి జనతాపక్షం అయిన వెంటనే ఇటీవల ఆ సంఘటన జరగటం పట్ల శ్రీ బారువా విచ్ఛిన్నతి వ్యక్తం చేశారు.

నాగాలాండు ప్రజల ప్రయోజనానికి అస్సాంలో ప్రజలు సరిహద్దుల వదలి వెళ్ళటానికై అస్సాం— నాగాలాండు కొన్ని సరిహద్దు ప్రాంతాలలో భద్రతకు నాగాపరమం సమీక్షించవలసిందని అదనపు చెప్పారు.

అస్సాం పక్షం నుంచి ప్రతీకార చర్యలు సంభవించిన, శాంతిభద్రతలను విగా పునరుద్ధరించవలసిందిగా శ్రీ బారువా ప్రధాన మంత్రిని కోరారు.

మినీ సిమెంటు కర్మాగారాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

న్యూఢిల్లీ, జనవరి 10:

దేశంలో మినీ సిమెంటు కర్మాగారాల ఏర్పాటును ప్రోత్సహించటానికి అవసరమైన పారిశ్రామికులకు అనేక రకాలుగా ప్రోత్సాహాన్ని భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికార ప్రకటనలో తెలుపబడింది.

మినీ సిమెంటు కర్మాగారం ఉత్పాదక శక్తి రోజుకు 200 టన్నుల వరకు, లేదా ఏడాది 66 వేల టన్నులవరకు పరిమితం చేస్తారు. అయితే కర్మాగార నిర్మాణంలో నవీనమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలనే విషయాన్ని అవసరమైన పారిశ్రామికవేత్తలకే వదిలి పెడతారు.

ప్రయోగాత్మక రంగంలో అవసరమైన పారిశ్రామిక వేత్తలు సంయుక్త రంగంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించే మినీ సిమెంటు కర్మాగారాలు తోడుగా ఉపయోగపడు సిమెంటు సంస్థ కూడా అభివృద్ధి క్రియలో భాగంగా చురుకైన కర్మాగారాలను ఏర్పాటుచేస్తుంది.

ముఖ్యమంత్రి షష్టిపూర్తి వేడుకలు

హైదరాబాదు, జనవరి 10:

మధ్యతరగతి నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ కందుల యోబులరెడ్డి నివాసంలో ఏర్పాటైన ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి షష్టిపూర్తి మహోత్సవ వేడుకలకు పలువురు రాష్ట్ర మంత్రులు, అధికారులు, మిత్రులు హాజరైనారు.

రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు, యువజన సంస్థల సభ్యులకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలోని జనతాపార్టీ విభాగాలలోని సభ్యులు కాంగ్రెస్ (ఐ) లో చేరినట్లు అయన చెప్పారు.



కళ్ళకు కాటుక తెస్తే, ముఖాన మెరిసే కుంకుమ బొట్టు, సిగలో ముద్దబంతి పూలు, పళ్ళంతా పయ్యారి విమల్ పరికిణీ, ఓణీ.

విమల్‌వారి ప్రత్యేక కానుక

ఆంధ్ర ప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్ : పారమౌంట్ టెక్స్‌టైల్స్, 3-4-223 కైలాష్ మార్కెట్, సికింద్రాబాద్—3.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor : S. Radhakrishna, Phones : 36992, 35867.



బలహీనవర్గాలకు ఉజ్జ్వల భవిష్యత్తు

వెనుకటి రోజుల్లో రైతుకు కొద్దిమంది ఆప్తమిత్రులుండేవారు! అవి వర్షం, అతని ఎద్దు, అతని ఆరోగ్యం మరియు నమ్ముకున్న దైవం! ఇందులో ఏ ఒక్కటైనను అతనికి సహకరించనిచో, ఇబ్బందులకు గురి కావడం.... మరియు అప్పులపాలు కావడం జరుగుతున్నది.

పరిస్థితులు మారుతున్నాయి—ప్రభుత్వం కర్తవ్య దీక్షతో మరియు ప్రత్యక్ష పద్ధతులను అనుసరించుట ద్వారా రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నది.

రైతు లోకానికి నవోదయ మయింది.

పండించేది లేనిది ఖచ్చితంగా తెలియకపోవడం, వైజ్ఞానిక పద్ధతులపై నిర్వహించబడు వ్యవసాయం విషయంలో తగిన సమాచారం లభించక పోవడం, పండించిన పంటకు తక్కువ ధర లభించడం—ఇవన్నీ వెనుకటి కాలపు విషయాలు కాగలవు.

అయినా ఆశ్చర్యపడ వలసిన పని అంతగా లేదు. రైతుబిడ్డ అయిన డా. చెన్నారెడ్డి వంటి నాయకునకు, గ్రామీణ ప్రజల సమస్య లన్నీ క్షుణ్ణంగా తెలుసు. అందుకే వ్యవసాయ మరియు పాడి పరిశ్రమ స్థితిగతులను మెరుగు పరచేందుకు ప్రత్యేక కృషి జరుగుతోంది.

డా. చెన్నారెడ్డి గారి వలె దూరదృష్టి గల కొద్దిమంది మాత్రమే పాత పద్ధతులను విడిచిపెట్టి మేలైన కొత్త మార్గాలను అనుసరిస్తారు. వ్యవసాయం మరియు పాడి పరిశ్రమలకు పెట్టుబడులను అందజేయడం ద్వారా గ్రామీణ సోదరులకు ఉపాధి అవకాశాలు అత్యధికంగా కలిగించడానికి ఇలాంటి దృక్పథం ఎంతైనా అవసరం.

రానున్న కొద్ది కాలంలో ప్రతి గ్రామము ఆర్థికంగా బలీయం, స్వతంత్రం కాగలదు. ప్రజలు స్వావలంబన సాధించగలరు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యవసాయోపకరణాల పంపిణీదారులవ మరియు ఆంధ్రప్రదేశ్ పాడి మరియు అనుబంధ పరిశ్రమ లకు చెందిన అసోసియేట్లచే జారీ చేయబడినది.

డా॥ ఎం. చెన్నారెడ్డి గారికి
షష్టిపూర్తి
మహోత్సవము సందర్భముగా
హృదయ పూర్వక శుభాకాంక్షలు!
ప్రజా సేవలో ఆయన మరింకా ఎన్నో సం॥లు గడపాలని మా ఆకాంక్ష.

జనవరి 13, 1979 కార్యక్రమము:
మ. 1 గం. తార్నాకా నుండి లాల్ బహదూర్ స్టేడియంకు బ్రహ్మాండమైన వూరేగింపు.
4 గం. ఫతే మైదాన్ స్టేడియంలో డా॥ ఎం. చెన్నారెడ్డి గారికి ప్రజల సన్మానం, శుభాకాంక్షలు.
రా. 9 గం. సినిమా, రంగస్థల కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమం.

13 విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!
"రగువ కేంద్రములలో"

(మ. గం. 10-30 ని. ల ఆటతో)

విజయవాడ	....	శ్రీ లక్ష్మి టాకీస్
గుంటూరు	....	భాస్కర్ (డీలక్స్) థియేటర్
విశాఖపట్టణం	....	ప్రభాత్ టాకీస్
"	....	వెంకటేశ్వర థియేటర్ (ఉదయం ఆటలు మాత్రమే)
రాజమండ్రి	....	వీరభద్ర పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	....	వెంకటేశ్వర టాకీస్
నెల్లూరు	....	శ్రీనివాస సినీ థియేటర్
తెనాలి	....	పీనస్ పిక్చర్ ప్యాలస్
ఏలూరు	....	శ్రీ కల్పనా థియేటర్
విజయనగరం	....	మినర్వా టాకీస్
మచిలీపట్నం	....	శ్రీ వెంకటేశ్వర టాకీస్
భీమవరం	....	శ్రీ లక్ష్మి టాకీస్
తణుకు	....	శ్రీ వెంకటరామయ్యటాకీస్
అనకాపల్లి	....	రామకృష్ణ పిక్చర్ప్యాలెస్
ఒంగోలు	....	రత్నవేల్ (డీలక్స్ థియేటర్)
గుడివాడ	....	భాస్కర్ టాకీస్
శ్రీకాకుళం	....	శ్రీ సీతారామ టాకీస్
అమలాపురం	...	వెంకటేశ్వర టాకీస్
తాడేపల్లిగూడెం	....	రేలంగి చిత్రమందిర్
చీరాల	....	భవానీ థియేటర్

★ ★ ★

హైదరాబాద్	....	బసంత్
హైదరాబాద్	....	మీరా
హైదరాబాద్	....	కీస్ మహల్
సికింద్రాబాద్	....	అంజలి టాకీస్
"	....	థియేటర్ శ్రీదేవి
వరంగల్	....	కాకతీయ పిక్చర్ప్యాలెస్
ఖమ్మం	....	కిన్నెరసాని థియేటర్
నిజామాబాద్	....	అశోక్ టాకీస్

★ ★ ★

తిరుపతి	....	బాలాజీ (ఎసి)
కర్నూలు	....	కవరంగ్ టాకీస్
అనంతపురం	....	నీలమ్ థియేటర్
బళ్ళారి	....	ముబారక్ టాకీస్
కడప	....	రహమతీయపిక్చర్ప్యాలెస్
చిత్తూరు	....	ఎం.ఎస్.ఆర్. మూవీలేండ్



రేపే విడుదల

ఈ దిగువ కేంద్రంలో ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ	-	మేనక 35ఎం ఎం ఎసి, మారుతీ
గుంటూరు	-	రంగమహల్, అలంకార్ టాకీస్
విశాఖపట్నం	-	మనోరమ థియేటర్
కాకినాడ	-	శ్రీదేవి 35 ఎం,ఎం.
అనకాపల్లి	-	థియేటర్ శ్రీ సత్య
రాజమండ్రి	-	క్రిష్ణా పిక్చర్ ప్యాలెస్
శ్రీకాకుళం	-	శ్రీ ఆంజనేయ టాకీస్
భీమవరం	-	మారుతీ టాకీస్
ఏలూరు	-	వేదరాజ్
గుడివాడ	-	గంగామహల్
మచిలీపట్టణం	-	వి.హెచ్. లక్ష్మి టాకీస్
తెనాలి	-	వెంకటేశ్వర టాకీస్
ఒంగోలు	-	రామకృష్ణ డీలక్స్ థియేటర్
నెల్లూరు	-	న్యూ టాకీ పిక్చర్ ప్యాలెస్
తణుకు	-	రాయల్ టాకీస్
తిరుపతి	-	జ్యోతి టాకీసు
చిత్తూరు	-	ప్రతాప్ టాకీసు
కడప		బాలాజీ
కర్నూలు		రవి
అనంతపూర్	-	వెంకటేశ్వర
బళ్ళారి	-	రాధిక
హైదరాబాద్	-	సుభాష్ (ఎయిర్‌కూల్డ్)
హైదరాబాద్	-	శ్యామ్ (ఎయిర్‌కూల్డ్), శోభన
సికింద్రాబాద్	-	రాజేశ్వర్
వరంగల్	-	నరోజ్
ఖమ్మం		నర్తకి

ఈ చిత్రంపై నేటి రాత్రి గం. 9-30 లకు విజయవాడ, హైదరాబాదు వివిధభారతి కేంద్రంలో ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

ఆడ హోంగార్డులపై విద్యార్థుల ఆగడాలు: 30 మంది అరెస్టు

రూర్కెలా, జనవరి 10:

స్థానిక జ. టి. ఐ. విద్యార్థులు మహిళా హోంగార్డులతో అనుచితంగా ప్రవర్తించడం వల్ల హోంగార్డులకు విద్యార్థులకూ మధ్య సోమవారం ఉదయం ఘర్షణ జరిగింది. ఈ కొట్లాటలో 45 మందికి గాయాలు తగిలాయి.

ఉదయం జరిగిన కొట్లాటలో పోలీసులు కొంతమంది విద్యార్థులను అదుపు చెయ్యడానికి ప్రయత్నించగా 300 మంది విద్యార్థులు దళాలు కట్టుకొని హోంగార్డుల మీద దాడి చేశారు. హోంగార్డులను, విద్యార్థులను చెదరగొట్టడానికి ప్రయత్నించిన పోలీసులతో 22 మందికి గాయాలు తగిలాయి.

మహిళా హోంగార్డులపై అమర్యాదగా ప్రవర్తించినందుకు, కొట్లాటలు జరిపినందుకు 30 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

వాణిజ్య సంబంధాల పెంపుదలకు భారత్ కెనడాల నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 10

భారత్— కెనడా మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడానికి, ఉత్పాదనను మార్కెటింగ్ చేయడానికి తగు చర్యలు తీసుకుంటానికి ఉభయ దేశాలు నిశ్చయించాయి.

కెనడా రెవిన్యూశాఖ, లఘు పరిశ్రమల శాఖ సహాయమంత్రి శ్రీ ఏ. సి. అబ్బోట్, శాఖ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మోహన్ ధారియా మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ ఒప్పందం కుదిరింది.

ఇరాన్‌లో కొత్త సంక్షోభం

టెహ్రాన్, జనవరి 10:

డా. షాపూర్ భక్తియార్ మంత్రివర్గంలో చేరటానికి కొత్తగా ఏర్పాటైన యుద్ధశాఖ మంత్రి శ్రీ ఫెరీదవున్ జామ్ తిరస్కరించటంతో ఇరాన్ ప్రభుత్వంలో పెద్ద సంక్షోభం ఏర్పడింది. శ్రీ జామ్ రెండు మూడు రోజులలో లండన్‌లోని తన స్వస్థానానికి వెళ్లిపోదలచుకున్నట్లు టెహ్రాన్‌లోని అభిజ్ఞ రాజకీయ వర్గాలు ధృవపరచాయి.

కాపరెలో పోలీసు కాల్పులు

అహ్మద్‌నగర్, జనవరి 10:

ఇక్కడకు దాదాపు 50 కిలోమీటర్ల దూరానగల పర్తిడి తహసీలులోని కాపరెలో దాక్కు రుప్పుతున్న ప్రదర్శకులను చెదరగొట్టటానికి పోలీసులు కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల్లో డి. ఎస్. పి., ఒక కానిస్టేబులు, ఒక స్త్రీతో సహా గాయపడిన 17 గురిని అహ్మద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. వారిలో కొందరికి రూటా గాయాలు తగిలినట్లు పేర్కొన్నారు.

ఆచార్య రజనీష్‌కు ప్రత్యేక సమన్లు

పూనె, జనవరి 10:

ముఖ్యంగా మహమ్మదీయుల మత విశ్వాసాలను రెచ్చగొడుతున్నారన్న ఆరోపణపై ఆచార్య రజనీష్‌కు, మరో నలుగురికి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ప్రత్యేక సమన్లు అందచేయవలసిందిగా ఉత్తర్వు లిచ్చారు.

చరణ్ మరాం మార్పు

న్యూఢిల్లీ, జనవరి 10:

ఢిల్లీ శివార్లలోని హర్యానా విశ్రాంతి గృహానికి పొరుగున ఉన్న 'సూరజ్— కుండ్' భవనానికి శ్రీ చరణ్‌సింగ్ మారారు.

సూరజ్‌కుండ్‌లో శ్రీ చరణ్‌సింగ్ కొద్ది రోజులు ఉండగలరని భావిస్తున్నారు.



జనవరి 13 విడుదల!

ఆంధ్ర: తారకరామ ★ నైజాం: ఉషా ఫిలింస్ ★ సీడెడ్: నవభారత్